
సాక్షి బాపట్ల
మంగళవారం । 14 । మే । 2024



టీడీపీ నేతల విధ్వంసకాండ

పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు స్వగ్రామం కోనంకిలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులపై టీడీపీ వర్గీయులు దాడులకు పాల్పడ్డారు -8లో▸



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 504.80 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.



సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): షష్ఠిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణోత్సవం సోమవారం జరిగింది.

న్యూస్‌రీల్

బరి తెగించిన టీడీపీ మూకలు

రిగ్గింగ్‌ను అడ్డుకున్నందుకు మారణాయుధాలతో దాడి

బల్లికురవ: రిగ్గింగ్‌కు పాల్పడుతున్న టీడీపీ నాయకుల్ని అడ్డుకున్నందుకు వైఎస్సార్ సీపీ నాయకులపై మారణాయుధాలతో దాడి చేసిన ఘటన సోమవారం బల్లికురవ పంచాయతీలోని కొండాయపాలెంలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల మేరకు.. కొండాయపాలెం బూత్‌లో పోలింగ్ ముగిసిన తర్వాత టీడీపీ నాయకులు కక్కెర గంగాధర్, నరేష్, రత్తయ్య, రామయ్య, బుచ్చిబాబు, బెల్లంకొండ సుబ్బారావు, నాగేశ్వరరావు, ధూళిపాళ్ల కృష్ణయ్య, గోరంట్ల బాలకృష్ణ మరో పది మంది కలిసి రిగ్గింగ్ చేయడానికి బూత్ లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు కుంచాల శ్రీనివాసరావు, శివగంగ, మరో 10 మంది కలిసి అడ్డుకున్నారు. కాని వారు మమ్మల్ని ఆపుతారా? అంటూ పరుష పదజాలంతో, మారణాయుధాలతో దాడి చేశారు. దాడిలో కుంచాల శ్రీనివాసరావు, శివగంగతో పాటు మరో 10 మంది వైఎస్సార్ సీపీ నాయకులకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులంతా ఫిర్యాదు చేయడానికి బల్లికురవ పోలీసు స్టేషన్ వద్దకు వెళ్లగా అక్కడ అందుబాటులో పోలీసులు లేక పోవడంతో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం వెళ్లారు.

పానెం చినహనిమిరెడ్డి వాహనంపై దాడి

అద్దంకి: ఎలాగూ గెలవలేం కదా.. ప్రత్యర్థుల మీద దాడిచేసి ఆనందపడాలనుకుంటున్నారు తెలుగుదేశం నాయకులు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఏదో ఒక ఊరును టార్గెట్ చేసుకొని వైఎస్సార్ సీపీ నాయయకులపై దాడులు చేస్తున్నారు. చంద్రబాబు చెప్పిందే తడవు అన్నట్లుగా కిందిస్థాయి నాయకులు బరితెగించారు. సోమవారం సంతమాగులూరు మండలం వెల్లలచెరువులో వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిపై టీడీపీ నాయకులు దాడులకు తెగబడ్డారు. ఆయన కారు అద్దాలు ధ్వంసం చేశారు. మధ్యాహ్నం పోలింగ్ సమయంలో ఇద్దరు వైఎస్సార్ సీపీ ఏజెంట్లపై టీడీపీ ఏజెంట్లు దాడిచేశారు. దీంతో కొంచెం సేపు పోలింగ్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అక్కడకు చేరుకొని అధికారులతో మాట్లాడి పోలింగ్ జరిగేలా చేశారు. ఇది తెలుగుదేశం నాయకులకు నచ్చక హనిమిరెడ్డి, సంతమాగులూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి మహేష్‌రెడ్డి కార్లను ధ్వంసం చేశారు.

పచ్చనేతల బరితెగింపు


సాక్షి, బాపట్ల: ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన ఓటర్లు అత్యధిక భాగం అధికారపార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తున్నారని పసిగట్టిన పచ్చ నేతలు ఎక్కడికక్కడ గొడవలకు దిగి అంతరాయం కలిగించారు. ఏకంగా కొన్ని చోట్ల వైఎస్సార్ సీపీ నేతలపై దాడులకు తెగబడ్డారు.

- వేమూరు నియోజకవర్గం కొల్లూరులో ఓటర్లను ప్రలోభ పెడుతున్న టీడీపీ కార్యకర్తల్ని నిలదీసినందుకు వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు కారుపై రాళ్ల దాడి చేశారు. దీంతో అద్దాలు ధ్వంసమయ్యాయి.
- బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలంలోని వేటవారిపాలెంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీరాల గోవర్ధన్‌రెడ్డి అనుచరులతో కలిసి పోలింగ్ బూత్ వద్దకు వెళ్లగా వైఎస్సార్ సీపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో టీడీపీ నేతలు వారిపై దాడికి దిగి కొట్టారు. వైఎస్సార్ సీపీకి చెందిన శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖరరెడ్డి తలలు పగిలాయి. వారిని బాపట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.
- పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు మండలం పెద్దనక్కలపాలెంలో రిగ్గింగు జరుగుతుందని తెలిసి దాన్ని ఆపేందుకు వెళ్లిన ఎంపీ నందిగం సురేష్ అనుచరుడు కొర్నెపాటి వినోద్‌ను టీడీపీ కార్యకర్తలు తీవ్రంగా కొట్టారు. వినోద్ వారి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో కారులో దాక్కోగా అద్దాలు ధ్వంసం చేసి కిందకు లాగి తిరిగి కొట్టారు. దీంతో వినోద్ తీవ్రంగా గాయపడ్డారు.
- మార్టూరు మండలం కోనంకిలో రిగ్గింగును అడ్డుకోబోయిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఉప్పలపాటి శేషగిరిరావు, జొన్నలగడ్డ గురవయ్యపై దాడిచేసి కొట్టడంతో వారి తలలు పగిలాయి.
- చీరాల గవినివారిపాలెం పోలింగ్ బూత్ వద్ద టీడీపీ అభ్యర్థి ఎంఎం. కొండయ్య వైఎస్సార్ సీపీ నేతల్ని దుర్భాషలాడుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో ఇరువర్గాలు పరస్పర దాడులకు దిగాయి.


చీరాలలో ఓటు వేసిన ఎమ్మెల్యే కరణం


ఓటు వేసిన బత్తుల బ్రహ్మానందరెడ్డి


చీరాలలో ఓటు వేసిన కరణం వెంకటేష్


ఈవూరు గణేష్




బాపట్లలో ఓటు వేసిన కలెక్టర్ రంజిత్ బాషా , ఎస్పీ వకుల్ జిందాల్

జిల్లాలో భారీగా పోలింగ్

ఓటోత్సాహం

- రికార్డు స్థాయిలో 82.33 శాతం పోలింగ్
- పెద్దఎత్తున ఓటుహక్కు వినియోగించుకున్న ఓటర్లు
- ఉదయం నుంచే పోలింగ్ బూత్‌ల వద్ద క్యూ
- పెరిగిన ఓటు అధికార పార్టీకి అనుకూలమంటున్న విశ్లేషకులు
- పలుచోట్ల పచ్చపార్టీ దౌర్జన్యం
- కర్లపాలెం మండలంలో టీడీపీ నేతల దాడి
- మార్టూరు మండలంలో దాడికి దిగిన పచ్చ నేతలు
- నలుగురు వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు గాయాలు
- పలుచోట్ల స్వల్ప ఘర్షణలు




అనంతవరంలో ఎండలో సైతం బారులుదీరిన ఓటర్లు

సాక్షి ప్రతినిధి, బాపట్ల: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఓటు పోటెత్తింది. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ జరగాల్సి ఉండగా, ఆరు గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. అధికారులు మాక్ పోలింగ్ నిర్వహించేలోపలే ఓటుహక్కు వినియోగించుకునేందుకు క్యూ కట్టారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో ఉదయాన్నే ఓటు వేసేందుకు తరలి వచ్చారు. అర్బన్ ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లకు ఆలస్యంగా వస్తారని భావించినప్పటికీ ఆరు గంటలకే రావడం విశేషం. జిల్లాలోని అద్దంకి, పర్చూరు,చీరాల, రేపల్లె, వేమూరు, నియోజకవర్గాల పరిధిలోనూ ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. వృద్ధులు, యువత, 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు వేసేందుకు ఉత్సాహంగా కదలివచ్చారు. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉదయమే క్యూలైన్లలో నిలిచి అటు పార్లమెంట్‌కు ఇటు ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓట్లేశారు. ఉదయం తొలిగంటలోనే జిల్లా వ్యాప్తంగా దాదాపు 12 శాతం పోలింగ్ నమోదైంది. తర్వాత గంట గంటకూ భారీగా పెరిగింది. వాస్తవానికి సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియాల్సి ఉండగా అప్పటికే పెద్దఎత్తున క్యూలైన్లలో ఓటర్లు వేచి ఉన్నారు. రాత్రి 8గంటల వరకూ ఓట్లు వేశారు. పోలింగ్ ముగిసే సమయానికి జిల్లాలో 82.33 శాతం రికార్డు స్థాయి పోలింగ్ నమోదు కావడం గమనార్హం. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల జనరంజక పాలనలో అన్ని వర్గాల వారు లబ్ధి పొందడం వల్లే అత్యధిక పోలింగ్ నమోదైనట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. పెరిగిన పోలింగ్ తమకు మరింత అనుకూలమని, తిరిగి వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమని అధికార పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.

వెల్లువెత్తిన మహిళలు

మహిళలు పెద్దఎత్తున ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఆరు గంటలకే కేంద్రాలకు తరలి వచ్చారు. గంటల తరబడి క్యూలో నిలిచి ఓట్లు వేశారు. తమకు ఆర్థిక స్వాతంత్ర్యతం కల్పించిన జగన్‌కు మరోమారు ఓటు వేసేందుకు మహిళలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొనట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. భారీగా పెరిగిన పోలింగ్‌ను పరిశీలిస్తే తిరిగి జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడం ఖాయమని అంచనా వేస్తున్నారు. కలెక్టర్ రంజిత్ బాషా బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని 62 పోలింగ్ బూత్‌లో ఓటుహక్కును వినియోగించుకోగా, ఎస్పీ వకుల్ జిందాల్ బాపట్లలోని ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలోని పోలింగ్ బూత్‌లో వినియోగించుకున్నారు. పోటీలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులు వారివారి నియోజకవర్గాలలో వినియోగించుకున్నారు.


స్వర్ణలో వీల్‌చైర్‌లో ఓటేయడానికి వృద్ధుడిని తీసుకువచ్చిన కుమారుడు


బాపట్లలో ఓటు వేసిన రఘుపతి కుటుంబం


నిజాంపట్నంలో ఓటు వేసిన మోపిదేవి కుటుంబం


చీరాలలో ఓటు వేసిన ఎమ్మెల్సీసునీత కుటుంబం


మేదరమెట్లలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి


కూచిపూడిలో ఓటు వేసిన అశోక్‌బాబు


ఓటు వేసిన యడం బాలాజీ

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

రేపల్లె రూరల్/ బాపట్ల టౌన్ : సార్వత్రిక ఎన్నికల్లో సోమవారం పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

- నిజాంపట్నంలోని 143వ పోలింగ్ కేంద్రంలో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు కుటుంబ సమేతంగా ఓటు వేశారు. చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలోని పోలింగ్ కేంద్రంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ కుటుంబ సమేతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీడీపీ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ రేపల్లె పట్టణంలోని 37వ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.
- నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల సరళిని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు పరిశీలించారు. నిజాంపట్నం, చెరుకుపల్లి, రేపల్లె పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాల్ని ఆయన సందర్శించారు.
- బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును జిల్లాలోని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

టీడీపీ అభ్యర్థి కొండయ్య వీరంగం

- గవినివారిపాలెంలో కార్యకర్తలతో హల్‌చల్
- వైఎస్సార్ సీపీ నేతపై కాంగ్రెస్ అభ్యర్థి దాడి
- చోద్యం చూసిన పోలీసులు

చీరాల టౌన్: బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గంలో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో టీడీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బరితెగించి దాడులకు పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థి ఎం.ఎం.కొండయ్య యాదవ్ సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో మేజర్ గ్రామ పంచాయతీ గవినివారిపాలెంలో కార్లలో తిరుగుతూ కవ్వింపు చర్యలతో తీవ్ర అలజడి సృష్టించారు. ఈ ఘటనలో నలుగురు వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు గాయాలు కాగా వైఎస్సార్ సీపీకి చెందిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వివరాలు.. గవినివారిపాలెం పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సజావుగా కొనసాగుతున్న సమయంలో టీడీపీ అభ్యర్థి ఎం.ఎం.కొండయ్య యాదవ్ మందీ మార్బలం, కర్రలు, రాడ్లతో నియోజకవర్గానికి సంబంధం లేని వారితో పోలింగ్ కేంద్రంలోకి వచ్చి నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేశారు. దీన్ని వైఎస్సార్ సీపీకి చెందిన రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు తదితరులు ఇదేమిటని ప్రశ్నించారు. దీనిపై కొండయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ "మేము ఏదైనా చేస్తాం.. నీ అంతు చూస్తామంటూ'' దుర్భాషలాడారు. అంతేకాక తన అనుచరులందరినీ వెంటబెట్టుకుని గ్రామంలో "ఇప్పుడు ఎన్నికలు ఎలా జరుగుతాయో చూస్తా.. మీకు నేనున్నా ఏదైనా చేయండి.. అడ్డు వచ్చిన వాడిని చిదిమేయండి'' అంటూ టీడీపీ కార్యకర్తలతో కలిసి పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో దురుసుగా ప్రవర్తించారు. కొండయ్య డ్రైవర్, అనుచరులు అతని కారులోని రాడ్లు, కర్రలను తీసి వైఎస్సార్ సీపీ కార్యకర్తలను చితకబాదారు. ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో కొండయ్య కారు అద్దాలు పగిలాయి. "నా కారును ధ్వంసం చేశారు.. వాళ్లను కూడా నేను ధ్వంసం చేస్తానంటూ'' పెద్దపెద్దగా కేకలు వేశాడు. పోలీసుల కళ్లముందే టీడీపీ అభ్యర్థి కొండయ్య రణరంగం సృష్టిస్తున్నా చీరాల రూరల్ సీఐ సత్యనారాయణ, డీఎస్పీ బేతపూడి ప్రసాద్ మిన్నకుండి చోద్యం చూశారు. కొండయ్య వాహనశ్రేణిలో కర్రలు, రాడ్లు ఉన్నప్పటికీ వారిని అడ్డుకోకపోగా దాడిలో గాయపడిన చీదరబోయిన రమణమ్మ, మరో ముగ్గురిని మాత్రం బలవంతంగా పక్కకు నెట్టేశారు. దీంతో కొండయ్య తొడలు కొడుతూ గవినివారిపాలెంలో టీడీపీ ఓట్లే పడాలి.. వైఎస్సార్ సీపీకి ఎవరు ఓటేస్తారో వారి అంతు చూస్తామంటూ కారులోనే భీష్మించుకు కూర్చున్నారు. ఒక దశలో పరిస్థితి చేయిదాటుతున్నా పోలీసులు మాత్రం టీడీపీ నాయకులకు వత్తాసుపలికి గవిని శ్రీను, మరో నలుగురు వైఎస్సార్ సీపీ నాయకులను పోలీసు జీబులో ఎక్కించుకుని పక్కకు తీసుకెళ్లారు. టీడీపీ నాయకులు, అల్లరిమూకలు నానా దుర్భాషలాడుతూ రణరంగం సృష్టిస్తున్నా పోలీసులు మిన్నకుండిపోయారు. కొండయ్య కుమారుడు మహేంద్ర, అతని అనుచరులు విశాఖ, హైదరాబాదు, ఒంగోలుకు చెందిన వారు కార్లలో కర్రలు తీసి "వైఎస్సార్ సీపీ వాళ్ల అంతు చూస్తాం.. వారిని లేపేస్తామంటూ'' పెద్దపెద్దగా కేకలు వేశారు. టీడీపీ అభ్యర్థి కొండయ్య మాత్రం కారు దిగకుండానే తానే కాబోయే ఎమ్మెల్యేనంటూ హెచ్చరికలు జారీ చేశారు. చివరకు డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఆయన్ను బతిమిలాడి పిట్టువారిపాలెం వైపు పంపించారు.


వైఎస్సార్ సీపీ నేతలను బలవంతంగా పంపించి వేస్తున్న పోలీసులు


గవినివారిపాలెంలో ఓటర్లకువేలు చూపిస్తూ హెచ్చరిస్తున్న టీడీపీ అభ్యర్థి ఎంఎం.కొండయ్య

వైఎస్సార్ సీపీ నేతపై ఆమంచి దౌర్జన్యం

చీరాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆమంచి కృష్ణమోహన్ తాను ఎన్నికల్లో ఓడిపోయినా ఫరవాలేదు టీడీపీ అభ్యర్థి కొండయ్య గెలవాలనే లక్ష్యంతో వైఎస్సార్ సీపీ నేత బలగంశెట్టి అంకమ్మరావును మున్సిపాలిటీలోని పేరాలరెడ్డిపాలెం పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలు చూస్తుండగానే చెంప పగలగొట్టి దాడి చేశారు. రెడ్డిపాలెం పోలింగ్ కేంద్రం వద్ద వైఎస్సార్ సీపీ నేత అంకమ్మరావు ప్రజలకు నమస్కరిస్తూ ఉండగా..కారులో నుంచి దిగిన ఆమంచి అంకమ్మరావును చూడగానే అకారణంగా చెంప పగులగొట్టి దాడి చేశారు. దాడిలో గాయపడిన అంకమ్మరావు చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలలో చేరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఓటమి భయంతో టీడీపీ ఎమ్మెల్యే దాడి


రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఓబేదు, రాజ్‌పాల్‌లను పరామర్శిస్తున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

- వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడి చేసిన ఎమ్మెల్యే సత్యప్రసాద్
- పలుచోట్ల కవ్వింపు చర్యలకు పాల్పడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

రేపల్లె రూరల్: ఓటమి భయంతో టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. సోమవారం జరిగిన పోలింగ్ సరళిని పసిగట్టిన ఆయన ఓటమి తప్పదని గ్రహించి అక్కసును వెళ్లగక్కాడు. పట్టణంలోని ప్రకాశం స్కూల్ పోలింగ్ బూత్ వద్ద ఉన్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు చిత్రాల ఓబేదు, ఆలా రాజ్‌పాల్‌లపై దాడికి తెగబడ్డాడు. పోలింగ్ బూత్ వద్ద ఉదయం నుంచి క్యూలైన్‌లలో ఉన్న ఓటర్లకు ఎన్నికల గుర్తు చెబుతూ ప్రలోభాలకు గురిచేస్తున్న టీడీపీ కార్యకర్తల్ని పలుమార్లు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యప్రసాద్ సోమవారం సాయంత్రం సోదరుడు శివప్రసాద్, అనుచరులతో పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుని ఓబేదు, రాజ్‌పాల్‌లపై ఒక్కసారిగా దాడులకు తెగబడ్డారు. గాయాలపాలైన ఓబేదు, రాజ్‌పాల్‌లను ప్రభుత్వ వైద్యశాలకు స్థానికులు తరలించారు. సమాచారం తెలుసుకున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు ఇద్దరిని పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు.


గాయపడిన శ్రీనివాసరావు

- చెరుకుపల్లి మండలం కావూరు పోలింగ్‌బూత్ వద్ద టీడీపీ నాయకులు శివయ్య, వెంకయ్య, నరసింహారావులతో పాటు మరికొందరు వైఎస్సార్ సీపీ కార్యకర్త తలశిల శ్రీనివాసరావుపై దాడిచేసి పిడిగుద్దులు గుద్దారు.
- నగరం మండలం కారంకివారిపాలెం పోలింగ్ బూత్‌లో వైఎస్సార్ సీపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న తొలిచూరి బాలకృష్ణ టీడీపీకి చెందిన దొంగ ఓటర్లను అడ్డుకోవటంతో ఆ పార్టీ నేతలు దాడికి తెగబడ్డారు.
- పట్టణంలోని లాల్‌బహదూర్ పోలింగ్ కేంద్రం, బేతపూడి, జిల్లేపల్లి, దిండి పోలింగ్ కేంద్రాల వద్ద పలుసార్లు ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పరసర్పరం టీడీపీ, వైఎస్సార్‌సీపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. విధుల్లో ఉన్న పోలీసులు పట్టనట్లు వ్యవహరించారు.

టీడీపీ మూకల అరాచక పర్వం

- కొల్లూరులో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్‌బాబుపై దాడికి యత్నం
- ఇటుకరాళ్లతో కారుపై దాడి



టీడీపీ మూకలను అడ్డుకుంటున్న పోలీసులు

కొల్లూరు : ఎన్నికల్లో ఓటమి భయంతో టీడీపీ మూకలు అల్లర్లకు తెగబడి వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబుపై దాడికి యత్నించిన సంఘటన కొల్లూరులో చోటుచేసుకుంది. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అశోక్‌బాబు పోలింగ్ సరళిని పరిశీలించేందుకు కొల్లూరు బాలుర, బాలికోన్నత పాఠశాలల్లోని పోలింగ్ బూత్‌ల వద్దకు వచ్చారు. అదే సమయంలో బాలురోన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్ వద్ద కొందరు జనసేన నాయకులు ఓటర్లను మభ్యపెట్టే విధంగా ప్రచారం చేస్తున్నారు. ఎదురుగా ఉన్న టీడీపీ నాయకులకు చెందిన పెట్రోలు బంక్‌లో ఆ పార్టీ నేతలు బైఠాయించి ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి చేస్తున్న ప్రయత్నాలను అశోక్‌బాబు గమనించారు. అరాచకాన్ని ఆయన ప్రశ్నించడంతో టీడీపీ మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ, ఇతర టీడీపీ నాయకులు దురుసుగా వ్యవహరించడంతోపాటు, దుర్భాషలాడుతూ ఆయనపై దాడికి యత్నించడంతో తోపులాట చోటుచేసుకుంది. అనంతరం పరిస్థితి చేయదాటకుండా సమన్వయం పాటించిన వేమూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు బూత్‌లలో పోలింగ్ సరళిని పరిశీలించి, ఇతర పోలింగ్ బూత్‌లను పరిశీలించేందుకు తన వాహనంలో వెనుతిరిగి వెళుతున్నారు. ఈ సమయంలో టీడీపీ మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన్‌ప్రసాద్ పచ్చ మూకలతో అక్కడకు చేరుకుని ఆయన వాహనాన్ని చుట్టుముట్టి దాడికి దిగేందుకు అనుయాయుల్ని రెచ్చగొట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అప్పటికే అక్కడకు చేరుకున్న కొల్లూరు ఎస్‌ఐ రవీంద్రరెడ్డి సిబ్బంది సాయంతో దాడికి తెగబడేందుకు దూసుకువస్తున్న టీడీపీ మూకలను అదుపుచేసేందుకు ప్రయత్నించినా ఆగలేదు. అరాచకానికి దిగి ఇటుకరాళ్లతో అశోక్‌బాబు వాహనంపై దాడి చేయడంతో ధ్వంసమైంది. ఘర్షణ వాతావరణం సద్దుమణిగేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులు శాంతియుతంగా వ్యవహరించినప్పటికీ టీడీపీ, జనసేన శ్రేణులు అల్లర్లకు దిగడంపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు ఫుల్ టైమ్ పనిచేయుటకు
సీనియర్ ఏజెన్సీ మేనేజర్స్
(స్త్రీ & పురుషులు) వెంటనే కావలెను.
విద్యార్హత: గ్రాడ్యుయేషన్, Age 30 సం॥ల లోపు.
ఇంటర్వ్యూ: 14 మే 2024 ఉ॥10 నుండి
Cell : 9398897600

GEETHIKA CBSE SCHOOL
Affiliated to CBSE Board, New Delhi, Affiliation No : 130515
BRAHMANAPALLI, PIDUGURALLA- 522437
REQUIRED QUALIFIED STAFF
Invites experienced teachers with latest Methodology in CBSE curriculum Qualification : PG/Graduate with B.Ed/D.El.Ed
PGTs & TGTs in English, Social Studies, Computer Science & PET(Experienced)
Pre Primary Teacher : III to V Class for all Subjects
Pre-Primary Teachers for PP1-G2:Mother Teachers, Montessori Trained
Send Your Resume to our mail: geethikacbseschool@gmail.com
Ph: 9441915715, 9849452231 (Whatsapp) Sd/-PRINCIPAL

WANTED
ప్రముఖ కామర్స్ విద్యాసంస్థ శ్రీMEDHA కాలేజ నందు పనిచేయుటకు అనుభవమున్న టెలీకాలర్స్, క్లాస్ ఇంచార్జ్‌లు, బస్ డ్రైవర్లు, ఆఫీస్ బాయ్‌లు కావలెను
టెలీకాలర్స్ ఉద్యోగాలు-10
విద్యార్హత : పదవతరగతి ఆపైన. వయస్సు : 18సం.నుండి 35సం.వరకు
జీతం : 10వేల రూ.లనుండి 12వేల రూ.లవరకు (అనుభవమును బట్టి)
క్లాస్ ఇంచార్జ్‌ల ఉద్యోగాలు-5
విద్యార్హత : డిగ్రీ ఆపైన. వయస్సు : 25సం.నుండి 35సం.వరకు
జీతం : 18వేల రూ.లనుండి 20వేల రూ.లవరకు (అనుభవమును బట్టి)
బస్ డ్రైవరు ఉద్యోగాలు-2 అర్హత: హెవీ లైసెన్స్‌తో 5సం. అనుభవం ఉండవలెను
ఆఫీస్ బాయ్ ఉద్యోగాలు-2 విద్యార్హత : పదవతరగతి
ఇంటర్వ్యూ : ది.15-05-2024 బుధవారం, ది.16-05-2024 గురువారం ఉదయం 10గంటలకు తగిన సర్టిఫికేట్లతో హాజరు కావలెను.
అడ్రస్: శ్రీMEDHA కాలేజ, 6/9 బ్రాడీపేట, మాజేటి గురవయ్య హైస్కూల్ దగ్గర, గుంటూరు. 9248746001 9299956006

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
SINGLE SITTING
■ SINGLE SITTING : 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A. BBA, BCA, B.Tech., D.Ed., B.Ed., Agriculture, Pharmacy, Nursing, (For Drop outs /Back Logs) from recognised Universities. Exams in May/June Cont: ✆ : 73383 76874

SERVICES
GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 91699 22299

WANTED
■ గుంటూరు ఏలూరు బజారులోని హోల్‌సేల్ ఫ్యాన్సీ షాపు నందు పనిచేయుటకు గుమస్తా (M)P/F కావలెను. & లేడీ కంప్యూటర్ ఆపరేటర్ (P) కావలెను. సంప్ర: 98491 39397
■ గుంటూరులోని ప్రముఖ విద్యా సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. వర్క్ టైం: 10AM-6PM మంచిజీతం, అర్హత:డిగ్రీ ✆9052614217, 9491583858
■ Wanted Sales executives for NEXA Car Showroom in Guntur /Rural areas. Experience / Fresher in Sales can apply. 9100787054
■ Wanted Principal & Teachers for all subjects from Nursery to 7th class. Vara Lakshmi School, VVIT College Road, Nambur ✆8125513003, 9848913281, 9848357242
■ మహిళలకు గోల్డెన్ ఛాయిస్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో ఇన్సూరెన్స్ డిస్ట్రిబ్యూషన్, సేల్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్ స్త్రీ/పు జీతం+INC+కమీషన్ అన్‌లిమిటెడ్. 9849839400
■ జయలక్ష్మి హోండా టూ వీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, డ్రైవర్స్, PDI మెకానిక్స్ కావలెను. 9814455555
■ St'Ann's Junior College for Girls Ponnapalli, Cherukupalli Wanted qualified and experienced lecturers of Maths & Science Subjects. 7032362156, 8121824397
■ వేజెండ్ల, నారాకోడూరు, చేబ్రోలు దగ్గరలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ ASO,SOకావలెను. 12గం॥ డ్యూటీ, జీ:13-18000, వ:45సం॥లోపు, రూం ఫ్రీ, సబ్సిడీమీల్స్ ✆7286909727, 6302252056
■ Wanted Trained or Untrained Women Teachers for 1st & 2nd Class. GNR Model School, Guntur-6 Sal:15K ✆9394795936, 9989582879
■ దాచేపల్లి దగ్గర సిమెంట్ ఫ్యాక్టరీలో అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం 16 వేలు, ఫ్రీ రూం, భోజనం 20 రూ॥లు, దాచేపల్లి చుట్టు ప్రక్కల గల వారు సంప్ర॥ 8464835928, 6304488638
■ విజయవాడలో పెద్దవారిని/బెడ్ పేషెంట్‌లని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F ఆయాలు, నర్సులు కావలెను. వసతి + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 98850 25559
■ సాయి శ్రీ కన్సల్టెన్సీ నందు పర్మినెంట్ ఎంప్లాయిగా పనిచేయుటకు IT Returns, GST ఫైలింగ్ చేయుటకు అనుభవం గల Male / Female అకౌంటెంట్ కావలెను. ఫోన్ : 96826 65527
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95026 15217
■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/నర్సులు కావలెను. జీతం 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. HYD. ఫోన్ 9966568882, 8019117633

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు
7075167541
7075167663

టీడీపీ నేతల విధ్వంసకాండ

- ఓటమి భయంతో వైఎస్సార్ సీపీ నాయకులపై దాడులు
- ఎమ్మెల్యే ఏలూరి అనుచరుల దౌర్జన్యం

మార్టూరు/కారంచేడు: తెలుగుదేశం నాయకుల ఓటమి ఖాయం అవడంతో దాడులకు తెగబడుతున్నారు. ఓటర్లలో భయాందోళనకు గురిచేయాలని అలజడులు సృష్టిస్తున్నారు. పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్వగ్రామం కోణంకిలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులపై టీడీపీ వర్గీయులు దాడులకు పాల్పడ్డారు. అందిన వివరాల మేరకు.. వైఎస్సార్ సీపీ నాయకుడు ఉప్పలపాటి అనిల్‌తో కోణంకి జెడ్పీహెచ్ఎస్ వద్ద టీడీపీ నాయకులు కవ్వింపుల చర్యలకు పాల్పడ్డారు. అనిల్‌పై దాడికి యత్నించగా అతడి సోదరుడు ఉప్పలపాటి శేషగిరిరావు, జొన్నలగడ్డ గురవయ్య అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో టీడీపీ వర్గీయులు అమృతలూరి అనిల్, శ్రీనివాసరావు, సందెపోగు మరియదాసు, తాళ్లూరి పెద్ద ఆమ్రేష్, నల్లూరి రమేష్, కాకర్ల శ్రీకాంత్‌లు ఇద్దరిపై కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేశారు. గురవయ్య తలకు తీవ్రగాయం కాగా, శేషగిరి సైతం గాయాలపాలై అపస్మారక స్థితికి చేరుకున్నారు. స్థానికులు కారులో మార్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

యర్రంవారిపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకులపై దాడి

ఓటు వేసేందుకు వచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు యర్రం లక్ష్మారెడ్డి, తాటిపర్తి వెంకటరెడ్డి, గుదిబండి సుబ్బారెడ్డిపై టీడీపీ బూత్ ఏజెంట్లు దాడులకు తెగబడ్డారు. మహిళా ఓటర్లతో అసభ్యకరంగా ప్రవర్తించారు. కొత్త బూత్ ఏజెంట్లుగా టీడీపీ వారు కూర్చోవడంతో గ్రామస్తులు గుర్తుపట్టలేకపోయారు. దీంతో స్థానికులైన వైఎస్సార్ సీపీ నేతలపై మీరెవరూ.. ఎందుకొచ్చారంటూ ? వారిపై దాడి చేశారు. దీంతో యర్రం లక్ష్మారెడ్డి, తాటిపర్తి వెంకటరెడ్డి, గుదిబండి సుబ్బారెడ్డి గాయపడ్డారు.

ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే టీడీపీ దాడులకు పాల్పడుతోందన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన పోలీసుల్ని కోరారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శేషగిరిరావు, గురవయ్య

సాక్షి విలేకరిపై టీడీపీ నేతలు దౌర్జన్యం

అద్దంకి: ప్రతి ఎన్నికల్లో తెలుగుదేశం నాయకులు బరితెగిస్తూనే ఉన్నారు. ఓటమి భయంతో దాడులకు తెగబడుతూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వైఎస్సార్ సీపీ ఏజెంట్లపై టీడీపీ ఏజెంట్లు దాడులకు తెగబడ్డారు. మండలంలోని కొటికలపూడిలో వైఎస్సార్ సీపీ చీఫ్ ఏజెంట్ కృష్ణారెడ్డిపై టీడీపీ ఏజెంట్లు దాడి చేశారు. అడ్డుకోకుండా విధుల్లో పోలీసులు అలసత్వాన్ని చూపించారు. అద్దంకి మండలం వెంపరాలలో టీడీపీ వర్గీయులు సాక్షి విలేకరిపై దౌర్జన్యం చేశారు. వెంపరాల పోలింగ్ స్టేషన్ వద్ద దూరం నుంచే క్యూలైన్ల ఫోటోలు తీసుకుంటుండగా దురుసుగా ప్రవర్తించి, ఎందుకు ఫోటోలు తీస్తున్నావంటూ ఫోన్ లాక్కున్నారు.

ఎంపీ నందిగం సురేష్ అనుచరుడిపై మూకుమ్మడి దాడి

ఇంకొల్లు (చినగంజాం): ఎంపీ నందిగం సురేష్ అనుచరుడిపై తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. సోమవారం ఎన్నికల సందర్భంగా ఇంకొల్లు మండలం నక్కలపాలెం పోలింగ్ బూత్ వద్ద రిగ్గింగ్ జరుగుతోందన్న సమాచారం ఎంపీ సురేష్‌కు అందింది. దీంతో అనుచరుడు కొర్నెపాటి వినోద్‌ను అక్కడకు పంపించారు. పోలింగ్ స్టేషన్‌కు సమీపంలోనే ఎన్నికల నియమావళికి విరుద్ధంగా టీడీపీ నాయకులు ఉండటంతో వినోద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడ ఉన్న 70 మంది టీడీపీ నాయకులు వినోద్‌ను వినరాని బూతులతో, కులం పేరుతో దూషిస్తూ దాడులకు పాల్పడ్డారు. వినోద్ ఎంత సర్ది చెప్పినా వినకుండా పిడిగుద్దులతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా కారులో కూర్చున్న వినోద్‌పై దాడి చేస్తూ దాన్ని ధ్వంసం చేశారు. దీంతో గాయాలపాలైన వినోద్ ఇంకొల్లు పోలీసు స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు.



వైఎస్సార్ సీపీ నాయకులను పరామర్శిస్తున్న బత్తుల



రావినూతలలో పోలింగ్ స్టేషన్ కూతవేటు దూరంలో ఉన్నా తొలగించని టీడీపీ ఫ్లెక్సీ



టీడీపీ మూకదాడిలో ధ్వంసమైన నందిగం సురేష్ అనుచరుడి కారు

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

- ఎస్పీ వకుల్ జిందాల్
- జిల్లాలో 3 వేల మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు



బాపట్ల టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, మున్సిపల్ హైస్కూల్, సీఎస్ఎస్ఎంఎం ప్రైమరీ పాఠశాల, వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధి స్టూవర్టుపురంలోని ఎస్‌పీ ఎలిమెంటరీ పాఠశాల, వృక్షనగర్‌లోని ఎలిమెంటరీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్ని ఆయన సోమవారం పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలింగ్ కేంద్రం లోపలికి పంపాలని ఆదేశించారు. క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని, రూట్ మొబైల్ పార్టీలు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల్ని తరచూ సందర్శించాలని తెలిపారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తితే 'సమర్థ్' మొబైల్ యాప్‌కు స్వయంగా కాల్ చేసి పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 1510 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు 3,000 మందికి పైగా సిబ్బందితో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని వివరించారు. వీరిలో తొమ్మిది కంపెనీల సాయుధ బలగాలు, 250 మంది తమిళనాడు పోలీసులు ఉన్నారని చెప్పారు. ఎక్కడైనా శాంతిభద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే ఆ ప్రదేశానికి, పోలింగ్ కేంద్రానికి మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రియాక్షన్ టీమ్‌లు చేరుకొని పరిష్కరిస్తాయని తెలిపారు. ఆయన వెంట డీఎస్పీ సీహెచ్. మురళీకృష్ణ, పట్టణ సీఐ యు. శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

వేమూరులో టీడీపీ గ్యాంగ్ దౌర్జన్యం

చావలి(వేమూరు) : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళితో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బరితెగించి దాడులకు పాల్పడారు. వేమూరు నియోజకవర్గంలోని చావలిలో టీడీపీ, జనసేన కార్యకర్తలు దళిత వైఎస్సార్ సీపీ కార్యకర్తపై దారుణంగా దాడులకు పాల్పడ్డారు. గ్రామానికి చెందిన కూచిపూడి రవిని దారుణంగా కొట్టారు. అతడు తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. వేమూరు మండలంలోని బలిజేపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ మాజీ సర్పంచ్ రాయపూడి బుజ్జిబాబుపై అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు దాడులకు దిగారు. గాయపడిన బుజ్జిబాబు తెనాలి ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి సీరియస్‌గా ఉండటం వల్ల గుంటూరు ప్రభుత్వం వైద్య శాలకు తరలించారు.



బలిజేపల్లి వైద్యశాలలో చికిత్స పొందుతున్న బుజ్జిబాబు



చావలిలో గాయపడిన కూచిపూడి రవి

జనచైతన్య గ్రూప్ సంస్థల డైరెక్టర్ మాదల శకుంతల మృతి

నగరంపాలెం: జనచైతన్య గ్రూపు సంస్థల డైరెక్టర్, వ్యవస్థాపకురాలు మాదల శకుంతల(86) సోమవారం రాజేంద్రనగర్‌లోని నివాసంలో కన్నుమూశారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. శకుంతల భర్త దివంగత మాదల భాస్కరరావుకు ఇద్దరు కుమారులు మాదల రత్నగిరిబాబు, మాదల సుధాకర్. జనచైతన్య గ్రూప్ సంస్థలు స్థాపించడంలో, అభివృద్ధి చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. రాజేంద్రనగర్‌లోని నివాసంలోని ఆమె పార్థివదేహాన్ని పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు స్తంభాలగరువులోని మహా ప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుమారులు మాదల రత్నగిరిబాబు, జనచైతన్య గ్రూప్ సంస్థల చైర్మన్ మాదల సుధాకర్ తెలిపారు. మాదల శకుంతల పెదకాకాని జాతీయ రహదారి పక్కనున్న శంకర కంటి ఆస్పత్రికి విలువైన ఐదెకరాల స్థలాన్ని శ్రీ కంచి కామకోటి ట్రస్ట్‌కు విరాళంగా అందించారు. గుంటూరులో మాదల శకుంతల భాస్కర్ నర్సింగ్ కళాశాలను నిర్మించి నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీకి అప్పగించారు. గుంటూరులో సాయిభాస్కర్ ఆస్పత్రి, శ్రేష్ఠా ఇన్‌ఫ్రా, శకుంతల ఫైనాన్షియర్స్ సంస్థలను స్థాపించారు. కంచికామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న వేద కళాశాలకు ఐదెకరాల స్థలం విరాళంగా అందించారు. పలు ధార్మిక సంస్థలకు విరాళాలు అందించారు.



శకుంతల (ఫైల్)

కర్లపాలెంలో రెచ్చిపోయిన పచ్చ నేతలు



పిట్టు చంద్రశేఖర్‌రెడ్డి



బాషా బుడా



తీవ్రంగా గాయపడిన పిట్టు శ్రీనివాసరెడ్డి

- వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి
- తలలు పగలగొట్టి అరాచకం
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీరాల గోవర్ధనరెడ్డి అనుచరుల దౌర్జన్యం

కర్లపాలెం: మండల పరిధిలో వైఎస్సార్ సీపీకి అనుకూలంగా ప్రజలు ఓట్లు వెయ్యడాన్ని జీర్ణించుకోలేని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అసహనానికి గురై రెచ్చిపోయారు. పలు గ్రామాలలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై వాగ్వివాదానికి దిగి దాడులు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు దాడులకు దిగటంతో ఓటర్లు భయభ్రాంతులకు గురయ్యారు. ఏట్రవారిపాలెంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బాపట్ల మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి సమక్షంలో నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీ ఎన్నికల ఏజెంట్లపై దాడులకు దిగి తీవ్రంగా గాయపరిచారు. ఓటు వేయటానికి వచ్చిన గోవర్ధనరెడ్డి పోలింగ్ బూత్‌లో ఏజెంట్లుగా కూర్చున్న ఏట్ర శ్రీనివాసరెడ్డి, పిట్టు చంద్రశేఖర్‌రెడ్డిని దుర్భాషలాడారు. బయటకు పొందని ఘర్షణ పడ్డారు. అతనితో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు గొడ్డళ్లు, రాడ్లతో దాడిచేసి తలలు పగలగొట్టారని తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఘర్షణలో లీలా మోహన్‌రెడ్డి, పిట్టు గోపిరెడ్డికి కూడా గాయాలయ్యాయని వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. బాధితుల్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. తెలుగుదేశం నాయకులు దాడులకు దిగడంతో ఓటర్లు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు.

- కర్లపాలెం పంచాయతీ కొత్త ఇస్లాంపేట ఉర్దూ పాఠశాలలోని పోలింగ్ బూత్ వద్ద ఓటు వేయడానికి వచ్చిన వైఎస్సార్ సీపీ అభిమాని బాషా బుడాపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎస్‌కే బాజీ, కాలా బుడా వాగ్వివాదానికి దిగి దాడిచేసి తల పగలగొట్టారు.
- కొత్త నందాయపాలెం, బుద్దాం, పేరలి, నర్రావారిపాలెం గ్రామాలలో కూడా టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై గొడవలకు దిగారు.

వైఎస్సార్ సీపీ నేతలపై టీడీపీ దాడులు

- కేసానుపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలు
- దాచేపల్లిలో వైఎస్సార్ సీపీ నేత ఇంటిపై దాడి

దాచేపల్లి: మండలంలో టీడీపీ నేతలు బరితెగించారు. పోలింగ్ సందర్భంగా సోమవారం వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులకు పాల్పడ్డారు. ఓటర్లు భయంతో పరుగులు తీశారు. మండలంలోని కేసానుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న బొల్లా శ్రీనివాసరావుపై టీడీపీ నేతలు దాడికి పాల్పడ్డారు. దాడిని అడ్డుకునేందుకు వచ్చిన కుమారులు దిలీఫ్, మధులపై కూడా దాడి చేయటంతో కంటికి, తలకు బలమైన గాయాలయ్యాయి. శ్రీనివాసరావుపై పిడిగుద్దుల వర్షం కురిపించటంతో సొమ్మసిల్లి పడిపోయాడు. ఇదే పోలింగ్ కేంద్రం వద్ద వైఎస్సార్ సీపీ నేత నెల్లూరి రామారావు, చుండు రామారావులపై కూడా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దాడిలో నెల్లూరి రామారావు తీవ్రంగా గాయపడ్డాడు. ముగ్గురిని చికిత్స కోసం పిడుగురాళ్ల తరలించారు. మరో నలుగురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కూడా టీడీపీ నాయకులు దాడి చేశారు. టీడీపీ నాయకులు దాడులకు పాల్పడటంతో ఓటు వేసేందుకు వచ్చిన మహిళలు కూడా గాయపడ్డారు. దాచేపల్లి నగర పంచాయతీలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నగర పంచాయతీ మాజీ చైర్మన్ మునగా రమాదేవి భర్త పున్నారావుపై టీడీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. పోలీసులు సర్దిచెప్పిన తరువాత ఎవరి దారిని వారు వెళ్లారు. ఆ తరువాత టీడీపీ, జనసేన నాయకులు దాచేపల్లిలోని పున్నారావు ఇంటి వద్దకు వెళ్లి రాళ్లు రువ్వారు. అడ్డుకుబోయిన పున్నారావు బంధువులను దుర్భాషలాడారు. మండలంలోని నడికుడిలోని పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ నాయకులు హల్‌చల్ చేశారు. మాజీ సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డిని దుర్భాషలాడారు. టీడీపీ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డిపై దాడి చేసేందుకు ప్రయత్నించగా అక్కడ ఉన్న మహిళలు అడ్డుకున్నారు. పోలింగ్ సరళి పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిని అడ్డుకునే ప్రయత్నం చేయగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ప్రతిఘటించారు.



టీడీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడిన బొల్లా శ్రీనివాసరావు, ఆయన కుమారుడు మధు



కేసానుపల్లిలో టీడీపీ నేతల దాడిలో కిందపడిన వైఎస్సార్‌సీపీ నేత నెల్లూరి రామారావు

టీడీపీ నేతల బరితెగింపు

- కొత్తగణేశునిపాడులో వైఎస్సార్ సీపీ నాయకుల ఆస్తులు ధ్వంసం
- గ్రామం నుంచి తరిమివేత

గురజాల (మాచవరం): గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలం కొత్తగణేశునిపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు, శ్రేణులను టార్గెట్ చేస్తూ టీడీపీ నేతలు విధ్వంసానికి దిగారు. గ్రామంలో భీకరవాతావరణాన్ని సృష్టించారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అనుకూలంగా ఓటింగ్ జరిగిందనే అక్కసుతో దాడులకు పాల్పడ్డారు. దాడుల్లో వైఎస్సార్ సీపీకి చెందిన పలువురికి గాయాలు కాగా, ఆస్తులను, కార్లు, ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లు, జేసీబీలను ధ్వంసం చేశారు. బీసీ కులాలకు యాదవ, రజక కుటుంబాల ఇళ్లల్లోకి వెళ్లి టీవీలు, ఫ్రిడ్జ్‌లు, ఎలక్ట్రికల్ వస్తువులను పూర్తిగా నాశనం చేశారు. మహిళలను, పిల్లలను ఇళ్ల నుంచి తరిమివేశారు. ఇళ్లను ధ్వంసం చేశారు. ఇళ్లల్లో ఉన్న మహిళలను బూతులు తిడుతూ బయటకు లాగేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. వందలాది మంది టీడీపీ కార్యకర్తలు ప్రధాన రహదారిపై దారి కాచి వేచి ఉండడంతో పలు గ్రామాలకు వెళ్లే ప్రజలు భయంతో తిరిగి పిడుగురాళ్ల వైపు వెళ్లారు. విషయం తెలిసినా పోలీసులు ఘటనా స్థలానికి వెళ్ల లేని పరిస్థితి నెలకొంది. గ్రామంలో సుమారు 3 గంటలపాటు విధ్వంసానికి పాల్పడినా పోలీసులు గ్రామం వైపు కన్నెత్తి చూడలేదని విమర్శలు ఉన్నాయి.

టీడీపీ దౌర్జన్యాల నడుమ పోలింగ్

- గుండ్లపల్లి, చీమలమర్రిలో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల ధ్వంసం
- రెండు కేంద్రాలలో కొద్దిసేపు నిలిచిన పోలింగ్
- వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు తీవ్రగాయాలు

నకరికల్లు: ఘర్షణలు, ఉద్రిక్త వాతావరణం నడుమ మండలంలో పోలింగ్ ముగిసింది. చీమలమర్రి గ్రామంలో 197, 198 పోలింగ్‌బూత్‌లలో ఎన్నిక నిలిచిపోయింది. చీమలమర్రి గ్రామంలో టీడీపీ వర్గీయులు వైఎస్సార్ కార్యకర్తలతో వాదులాటకు దిగారు. ఈ క్రమంలో ఇరువర్గాలు పరస్పర రాళ్ల దాడికి దిగాయి. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. ఘటనలో వైఎస్సార్‌సీపీకి చెందిన సొసైటీ అధ్యక్షుడు కావేటి రామారావు, అదే కుటుంబానికి చెందిన కావేటి రామాంజనేయులు, కావేటి వీరాస్వామి, కావేటి శ్రీనివాసరావులకు గాయాలయ్యాయి. సొసైటీ అధ్యక్షుడు కావేటి రామారావు ఇంట్లోకి దౌర్జన్యంగా ప్రవేశించిన టీడీపీ కార్యకర్తలు ఇంటిని, కారును ధ్వంసం చేశారు. అదే గ్రామంలో ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్న ఘటనలో టీడీపీకి చెందిన పెమ్మసాని పాపయ్యకు గాయాలయ్యాయి. చీమలమర్రిలోని 198వ పోలింగ్ కేంద్రంలోకి టీడీపీ కార్యకర్తలు దౌర్జన్యంగా ప్రవేశించి ఈవీఎంను, వీవీ ప్యాట్‌లను ధ్వంసం చేశారు. 197,198 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిలిచిపోయింది. తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకొని ఈవీఎంలను సరిచేసి పోలింగ్ ప్రారంభించారు. కుంకలగుంట గ్రామంలోని 219 పోలింగ్‌బూత్ వద్ద ఘర్షణ చోటుచేసుకుంది. వైఎస్సార్‌సీపీకి చెందిన కార్యకర్తలు కొత్తపల్లి కృష్ణ, పొలిమేర దుర్గ, మరో ఇద్దరు కార్యకర్తలు మొత్తం నలుగురికి గాయాలయ్యాయి. టీడీపీకి చెందిన ముగ్గురికి గాయాలయ్యాయి. తాత్కాలికంగా పోలింగ్ నిలిపివేసిన అధికారులు తిరిగి పునఃప్రారంభించారు. రూపెనగుంట్ల గ్రామంలో ఐదుగురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. తెలగొర్ల శ్రీనివాసరావు, పానెం అనీల్, గోగా శ్రీనివాసరావు, కోనంకి నాగరాజు, కోనంకి రామకోటేశ్వరరావులకు తీవ్రగాయాలు కాగా వారిలో తెలగొర్ల శ్రీనివాసరావును గుంటూరు తరలించారు. గుండ్లపల్లి గ్రామంలో 170, 171 పోలింగ్ కేంద్రాలలో 400 మందికిపైగా వైఎస్సార్‌సీపీ ఓటర్లు ఓటు వేసేందుకు వేచి ఉండగా టీడీపీ అల్లరి మూకలు ప్రవేశించి వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు గుత్తికొండ నన్నేసాపై దాడి చేశారు. ఘటనలో మరి కొందరు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. 170వబూత్‌లోని ఈవీఎంను ధ్వంసం చేశారు. పోలింగ్ తాత్కాలికంగా నిలిపివేసి పునఃప్రారంభించారు.



గాయపడిన గుత్తికొండ నన్నేసా



చీమలమర్రి పోలింగ్‌బూత్‌లో టీడీపీ మూకలు ధ్వంసం చేసిన ఈవీఎం, వీవీప్యాట్‌లు

రెచ్చిపోయిన టీడీపీ మూకలు

దుర్గి: తెలుగుదేశం నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడుతూ రెచ్చిపోయారు. మండలంలోని ముటుకూరు గ్రామ ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన 181, 182 బూత్‌లలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది. ఆ సమయంలో గుంపుగా వచ్చిన టీడీపీ కార్యకర్తలు ఒక్కసారిగా రాళ్లు, కర్రలతో వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు పాల్పడ్డారు. రాళ్ల దాడిలో వైఎస్సార్‌సీపీ నేత జాస్తి రామ్మూర్తితోపాటు పలువురికి గాయాలయ్యాయి. అడిగొప్పల, పోలేపల్లిలో దాడులకు పాల్పడటంతో పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, నేతలకు గాయాలయ్యాయి. దుర్గి, ఆత్మకూరు, కంచరగుంట, కోలగుట్ల, ధర్మవరం గ్రామాలలో స్వల్ప ఉద్రిక్తతతో ఎన్నికలు ముగిశాయి.